Regd No M 3289

Regd No. N-45

గోలకొండపత్రిక

103261

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

సంపుటము ౧౨ } హైదరాబాదు-దక్కన్ ౨౭ మహారేవరు ౧౩౪౬ ఫ. శా. శ.౧౮౫౯ ఈశ్వరనామ సంవత్సర ఆషాఢ బ ౧౧ సోమవారము { సంచిక ౨౫

గోలకొండ పత్రిక

౧౨వ సంవత్సరాది సంచిక

చదివితీరవలసినది — అమూల్య విషయములు

౧ సురవరము ప్రతాపరెడ్డిగారి "భాషాదార్ఢ్యము" ౨ యెల్లాప్రగడ సీతాకుమారిగారి "నిజాంరాష్ట్రములో స్త్రీజనోద్యమము, ౩ మాడపాటి హనుమంతరావుపంతులుగారి "వ్యవహారిక—నిజాంరాష్ట్ర పరిపాలనము, ౪ ఒద్దిరాజు సీతారామచంద్రరావుగారి "జెరుబావులి భానుపన్న", ౫ మందుముల రామచంద్రరావుగారి "మన న్యాయస్థానములలో దేశభాషలకున్న స్థానము, ౬ ఒక హితైషిగారి "మనప్రభుత్వమువారి మకాంలు", ౭ కొండా వేంకటరంగారెడ్డిగారి "మనభూములు—అందులోని వృక్షములు" ౮ పింగిలి వెంకటరామారెడ్డిగారి "విజయనగర సామ్రాజ్యము" మున్నగు అనేక ముఖ్యవిషయములుగల వ్యాసములు పెక్కులున్నవి, నిజాంరాష్ట్ర సమస్యలనుగూర్చి తెలిసికొనగోరు ప్రతియాంధ్రుడును చదివితీరవలసినది.

గోలకొండపత్రిక చందాదారులు రెండణాల టప్పాబిళ్లలు పంపినచో ఉచితముగా పంపబడును. ఇతరులకు ౦-౮-౦

మేనేజరు గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైదరాబాదు-దక్కన్.

హైందవధర్మ పోలీలు

శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారు

బాజీ దేశపాండే

ఛత్రపతి శివాజీమహారాజు ప్రబల సైన్యము తో [illegible] అఫజల్ ఖాను [illegible] బిజాపూరులో [illegible] సుల్తాను అలీఆదిల్ [illegible] (Abyssinian) సిద్దీజోహర్ [illegible] సైన్యాధిపత్య [illegible] ౧౦౦౦౦ గుర్రపురౌతులను ౧౫౦౦౦ [illegible] బందీగా [illegible] ఆజ్ఞాపించెను. [illegible] సిద్దీజోహరు [illegible] ముట్టడించెను.

పన్హాళాకోట ఇప్పటి కొల్హాపూరునకు [illegible] (Guerilla warfare) మొదలుపెట్టెను. [illegible]

[illegible]

భల్లూసింగ్

[illegible]

[illegible]

మీయుద్ధశకటాదులు భద్రమ్ముగాకియున్న. పోయి వచ్చెదను."

ఈమాటలు నూటికి భల్లూసింగు చెవిలో [illegible] ౬౦౦ మంది [illegible]

[illegible]

రాజపుత్రులు [illegible] భల్లూసింగు నగర ద్వారమునకు [illegible]

[illegible]

చెప్పెను. ఆమాటవిని భల్లూసింగుకడకు [illegible] యుద్ధము చేసెను.

౬౦౦ మంది యుద్ధములో చాలిరి. [illegible]

[illegible]

౨౦౦౦ సం॥ల నాటి భారతీయ నగర జీవనము.

విశ్వమానవ జీవితముల కేర్పరచిన భారతీయ ప్రాచీన జీవన నియమోప నియమము లమూల్యము

నగరము లానాడు నాగరకత, కళాకౌశలములకేగాక ఆపద్గ్రస్థులకు రక్షణాలయములు

వివిధవృత్తులవారి భాగ్యోదయమునకు, అభివృద్ధికి ప్రయత్నించు ప్రజాసంఘము లానాడు దేశమందంతట స్థాపితములై యుండెను

వర్తకుల, ధనికుల మోసోపాయములవలన ప్రజలు పీడితులుగాకుండుటకు వలయు కట్టుదిట్టములు రాజ్యము లే నిశ్చయించుచుండెను

భారతవర్షమతి ప్రాచీనఖండము. దీని నాగరకత చారిత్రక ప్రసిద్ధము: గౌరవపూర్ణము. ప్రపంచమునందు నేడు విజ్ఞాన, శిక్ష, శిల్ప, కళాకౌశలములందు మేటిగా తలయెత్తిన దేశములకు భారతవర్షమొకప్పుడు శిక్షాగురువనుటనిర్వివాదాంశము. మనపూర్వులిహపరలోక సాధనముల, భౌతికాధ్యాత్మికాది సమస్త విషయములందు సుష్ఠుకరములగుకర్యములను సంధానించి తదానుసారముగ మనదేగాక, సర్వమానవ జీవితముల నియమితపరచి, సుసంఘటితపరచుట కావశ్యకసృష్టి యమూల్యము, ఆనాటి మనలో కృతమగు యాచారవిచారముల, నాగరకత, ప్రావీణ్యత లనుశీలించుటకు పర్యాప్తసాధనములు లేకగా నేడు మనకందుబాటులో లేకున్నను పురాతత్వ పండితాగ్రేసరుల పటిష్ఠానుసారము మనసాంఘిక, వ్యవహారిక జీవితముల సంరక్షణార్థము మనపూర్వులు నిర్ణయించిన ప్రాచీన నియమోపనియమము లీనాటివారికంతగా మనుకబడి లేవనుటనిశ్చయము, యుగయుగములనుండి యవిరతముగ నవి ఉపయోగపడుచుండుట గర్వనీయాంశము.

వైదికయుగము

ప్రతి నగరజీవనవికాసనిబంధ మాప్రత్యేకదేశమందలి సాంఘిక జీవన పరిణామస్థితిని సృష్టియుండుచుండుట నిశ్చయము. నేడు బాతీజ్ఞ వ్యవసాయఫలితములు, నాగరకతకు ముఖ్యకేంద్రము నగరము. ప్రాచీనకాలమునందీ నగరములకుండిన ప్రాముఖ్య తపారము. ఆనాడవి నాగరకతకేగాక — కళాకౌశలము; శిల్పము లకుమాత్రమేగాక — యాపత్కాలమందలి యాపద్గ్రస్తులకు సురక్షితాలయములుగా లెక్కింపబడు చుండెను. భారత వర్షమందు నాడు గ్రామములే మానవోపకార్యములకు ముఖ్యకేంద్రములుగా నుండియుండినను నగరముల యునికి మిక్కిలి మహత్వపూరితమై యుండినటుల ప్రాచీనచరిత్రలు ఘోషిల్లుచున్నవి.

వైదికయుగమునందు వ్యవసాయము పశుపాలనము మానవులకు ముఖ్యవృత్తిగానుండెను. మానవాసరముల పూర్తిచేయు నార్థికసౌకర్యములే భారతీయగ్రామ్యజీవనవిశేషత్వము. వైదికసాహిత్యపఠన మానాటిస్థితిలో విశాలనగరములసంఖ్యత్యల్పమని విశదపరచుచున్నది. కళాకౌశలముల, హస్తశిల్పముల యునియము, వికాసము ప్రజలకు నగరముల మహత్వము బోధింప మొదలిడెను. పరిస్థితుల ననుసరించి కొందరు కృషివ్యవసాయములవదలుకొని కళాకౌశలములే జీవికాధారముగ ప్రధానసాధనములుగా నిర్ణయించుకొనిరి వర్తకవ్యాపారసౌకర్యము లందుబాటులోనుండు రహస్యమెరిగి ధనికులు క్రమముగా గ్రామముల సంబంధములు వదలుకొని, నగరము లకుమరలజొచ్చిరి. వీరి యనుచరులు వీరలనెంబడించిరి. కొందరు ధనవినియోగోద్దేశముతో, మరికొందరు నిరుపేదలు, శిల్పులు మొదలగువారు — జీవితములసౌఖ్యపరచుటకు నగరములందు నివసింపమొదలిడిరి ఇటుల “నిగమ” — వ్యాపారకేంద్రములు — తదనంతరము నగరము లేర్పడినవి. ఈయుత్క్రమణము వైదికయుగాంతము — అనగా క్రీ. పూ. ౭ శేక నాటికాబడు — నుండి ఆరంభమైనదనవచ్చు — భారతవర్షమందటుల వ్యాపారకేంద్రములతో సంఘటితమయ్యెను, తక్షశిల, శ్రవస్తి, ఉజ్జయిని, కౌశాంబి, కోసల, వారణాశి, వైశాలి, రాజగృహ, గయా, అమరావతి మొదలగు ముఖ్యనగరముల వివరములు ప్రాచీనబౌద్ధ, జైనసాహిత్యము లందచ్చటచ్చట వర్ణితములై యున్నవి.

నగర నిర్మాణము

భారతీయనగరములం దేర్పడిన యుత్తమరక్షణాసౌకర్యములే వానివిశేషత్వము, నగరములకు వలు వైపులు తైన ప్రాకారపుగోడలు, చుట్టులో లోతగు అగడ్తలుండెను ఈప్రాకారావరణములు సామాన్యముగా రాతికట్టడము గానుండుచుండెను. కొన్నినగరములకు, శిలయందు ప్రాకారపు టులో లేకుండుటచే నాడు, కఱ్ఱగోడలు — కొయ్యకట్టడములు — నిర్మితములైయుండినటుల దెలియుచున్నవి. వీని మధ్యమధ్యన నిర్మితములగు చుండిన దుర్గాకారములు — బురుజులు — భిత్తికన్న నెతుగాకుండ నుండబడుచుండెను. నేడు కన్నులార వీక్షించుట కానాటినగరములు శేషించి లేకున్నను విదేశయాత్రికుల నగరవర్ణనలుమాత్ర మింకను గ్రంథస్థములై మిగిలియున్నవి. చంద్రగుప్త చక్రవర్తి రాజధానినగర — పాటలీపుత్రము — వర్ణన, ముఖ్యముగా యవన రాజదూత మెగస్తనీసు — సల్లేఖనము, కన్నులకు కట్టినట్లు నాగలదు. రాజధానినగరము పాటలీపుత్రమానాడు గంగా, సోనానదుల సంగమ స్థానమునందు నిర్మితమై యుండెను. ఇది ౯ మైళ్ల పొడవు ౧ మైలు వెడల్పు గలిగియుండెను. నగరరాజమునకుచుట్టుబలిష్ఠమగు కొయ్యకట్టడముండెను. దీనియందు ౬౪ ద్వారములు, ౫౭౦ దుర్గాకారములుండెను దీని భావ్యభాగమంతయు సోనానదీ జలములో నిండియుండు లోతైనకందకముతో నుండెను. బురుజులందు సశస్త్రసైన్య మెల్లకాలము రక్షణార్థ ముంచబడుచుండెను. మెగస్తనీసు ల్లేఖనముల నేగాక కౌటిల్యవిరచిత శాస్త్రమందలి “దుర్గనివేశము” “దుర్గవిధానము” ను యధ్యాయములందు భారతీయనగర వివరములు పరిపూర్ణముగా గలవు.

నిర్మాణోద్దేశము

నవీననగర నిర్మాణోద్దేశము లనేకములు అర్థశాస్త్రమునందుగలవు. నగరనిర్మాణమునకు ఉత్తమప్రదేశనిర్ణయ మత్యవసరము. అనగా నగరనిర్మాణస్థల స్థలనిర్ణయమునందు ముఖ్యముగా సురక్షితమగు నెత్తుప్రదేశము, నదీతటము, వర్తకనగమనసౌకర్యము నీటివసతి సాయము మొదలగునవి యందుబాటులో నుండునటుల పరిశీలించుట ముఖ్యకర్తవ్యముగా గలదు. స్థలనిర్ణయానంతరము రక్షణోపాయములాలోచింపవలయును, నగరమ్మునకు చుట్టును యిటుక, రాతి, సున్నముతో నైనను, లేక బలిష్ఠమగు కొయ్యతోనైనను నెత్తైనప్రాకారావరణము — కోటగోడ — నిర్మింపబడవలయును, దీనికిచుట్టు జలపూరితమగుకందకము — అగడ్త — ఇంపుమీరుచుండు అరవిందపుష్పములతోకలిగియుండు — యుండవలయును. గోడయందు రాకపోకలకై యనేక ద్వారములుండవలయును. ౧౨ కన్న తక్కువ సంఖ్యలో నుండగూడదు. ప్రతి ద్వారమున కిరుప్రక్కల నరక్షకుల లేక సైనికుల కిరి కొరుటుండ వలయును. సింహద్వారమునకిరుప్రక్కల నగరనిరీక్షకుని కార్యాలయ మేర్పడియుండుటత్యవసరమనిగలదు.

ప్రవేశ పత్రములు

నగరమునుండి వెడలువచ్చుప్రజల, యనుమానముకలిగిన, వివరములు నగరనిరీక్షకుడు విచారించుచుండెను. ప్రత్యుత్తరము తృప్తికరముగానుండనిపక్షమున నగరము వదలుటకు, ప్రవేశించుటకు వీలులేకుండెను — ముఖ్యముగా యుద్ధ సంకటముల విషమముల లో యునియమును కఠినముగా ప్రవర్తింపబడుచుండెను. ప్రవేశపత్రము చూపనిది నగరప్రవేశ మసంభవమై యుండెడిది. అనుమానయుక్త సమయములందు నగరము వదలు, ప్రవేశించు వారలు సంశయాస్పదులుగా పరిగణింపబడుచుండిరి. వనాంతములపై, బుగ్గలపై(?) అనాథులపై(?) విపద్గ్రస్తులపైరహస్యముగా ధనమువిధించి వెళ్లువారిపై, అన్యులహింసించుతలంపుతో శస్త్రములవెంబడించుకొనువారలపై నగరపాలకులు ప్రత్యేకదృష్టియుంచుటత్యవసరమను నియమ మర్థశాస్త్రమునందుగలదు, అనగా సముచిత కారణములపై సందేహాస్పదులు నిర్బంధింపబడుచుండిరి.

అనుజ్ఞాపత్రము

రాత్రులందు నగరద్వారములన్నియు మూయబడుచుండెను, రాత్రులందు ప్రవేశించుటకు, వదలుటకు అవసరమేర్పడినయెడల నగరరక్షకుని ఆజ్ఞాపత్రము బడయవలసియుండెను, (కొన్ని దేశీయరాజ్యములలో — జయపురము, జోధపురము — నేటికీయాచారమే గలదు, పూర్వమొకప్పుడు హైదరాబాదందుండినను ప్రస్తుతము మాత్రమెత్తివేయబడినది) ఈనియమము మర్థశాస్త్రమందేగాక కోసలరాజ్యమునందు సహితముండినటుల బౌద్ధధర్మశాస్త్రమునందు దృష్టిగోచరమైయున్నది.

సుంకశాఖ

నగరరక్షకశాఖ — పోలీసు — మాదిరిసుంకశాఖ — కరోడ్గిరి — నగరములందేర్పడియుండుటవలన కస్టమస్ దాయములు వసూలింప బడుచుండెను. ప్రతివానికి తనసరకులపై నిర్ణీతమగుసుంకము చెల్లింపవలసియుండెను. ఈ నిర్ణయమునందు సరకు విలువ, ఉత్పత్తిస్థానము మొదలగునవి ముఖ్యకర్తవ్యాంశములుగానుండెను — సుంకము చెల్లింపక సరకులను తెప్పించువారికి సుంకముతో జాటుశిక్షాధనము — జుర్మానా — విధింపబడుచుండెను. ఇంతేగాక యిట్టికుతంత్రులు నేరస్థులుగా పరిగణింపబడుచుండిరి. నిషేధవస్తువులు, యుద్ధశస్త్రములు, బహుమూల్యరత్నాభరణములు మొదలగునవి రహస్యముగా నెగుమతి దిగుమతియగుచుండిన శోధనానంతర మాసముదాయములు జప్తుచేయబడుచుండెను — పశువులపై మోపబడు సరకులవిలువ ననుసరించి పశుసుంకరూపమున రాబట్టుకొనబడుచుండెను. వివాహములకు, యజ్ఞయాగాదిక్రతువులకు దెబ్బడు సరకులు సుంకరహితములుగా నుండెను.

నగర సౌకర్యములు

నగరములందలి యాంతరంగిక సౌకర్యవిషయములంతగా ప్రాచీన గ్రంథస్థములు గానుండి యుండినను యచ్చటచ్చటగల వర్ణనలబట్టివాని విశేషత్వముతో, ప్రాచీనభారతీయనగరవాసుల జీవితవిశేషములు కొంతవరకు యథాతథముగా దృష్టిగోచరమగుచున్నది.

విభాగము

ప్రజల రాకపోకలకు నగరములందనేకమార్గములుండుచుండినను పూర్వదిశనుండి పశ్చిమమునకు, ఉత్తరమునుండి దక్షిణమునకు మూడు ముఖ్యములగు రాజమార్గములు — రహదారులు —, నగరావరణభిత్తితో నివి కలియుచుండు స్థలములందు నగరద్వారములు నిర్మింపబడుచుండెను. నగరములందు వీధులుపవీధులనేకము లేర్పడుచుండుటవలన వివిధజాతుల, వృత్తులవారు ప్రత్యేకవీధులందు, సందులందు నివసించుచుండిరి. బ్రాహ్మణాది శూద్రులవరకు వాడలు వేరువేరుగా నుండుచుండినటుల నగరములందు పద్మశాలీల, కంసాలీల, మోచీల, కమ్మరుల, మొదలగువారలవీధులు, వాడలు వేరువేరుగా నిర్మితములగుచుండినటుల అర్థశాస్త్రము విశదపరచుచున్నది. అగ్నివృత్తి — కంసాలి, కమ్మరి, కుమ్మరి మొదలగువారు — వారి వీధులు నగరచివరభాగములం దుండుచుండినటుల రాజనివసముల, దర్బారీయుల, రాజాంతరంగికులవీధులు నగరమందలి ముఖ్యభాగమునందు ప్రత్యేకింపబడుచుండెను — అంగాంతకుల శాకదార్థముల, భోజనపదార్థములు — బోర్డింగు, లాడ్జింగు, ముఖ్యముగా యాత్రాసౌంతములందే యుండుచుండెను — శేషములు నగరములందు వివిధజాతులవారికి, వివిధవృత్తులవారికి వివిధభాగములు ప్రత్యేకితమైయుండినటుల యర్థశాస్త్రాదిగ్రంథములందు తేటతెల్లమగుచున్నవి.

కార్యాలయములు

నగరకేంద్రభాగములందు పరిపాలనా సంబంధమగు వివిధకార్యాలయము లుండుచుండెను — ప్రతినగరమునం దధమమొక రాజకార్యాలయము, నగరపరీక్షక ప్రధానకార్యాలయము, మరికొన్ని యత్యవసర కార్యాలయము లేర్పడియుండు టావశ్యకమైయుండెను.

జన సంఘములు

ప్రతినగరమునందు సుంకపుశాఖ, నగరరక్షక కార్యాలయము లుండుచుండెను. నగరమునందలి దేవాలయముల, మదిరాలయముల — మత్తుపదార్థవిక్రయశాలలు — మనోరంజకశాలలు నగరరక్షకశాఖ వారి కట్టుదిట్టముతో నడుచుండిరి. నేటిమాదిరి రాజవీధులందంగడులతో బాటు గృహముల సౌకర్యము లుండుచుండెను నగరమందంతట నంగడులు — అవసరవస్తువిక్రయశాలలు — నుండినను అక్షీవ్యాపారశాలలు — కసాయిదారులై సరకులు విక్రయించు అంగడులు — మాత్రము నగర చివరభాగమునందలి ప్రత్యేక యాపణమునందే యుంచబడుచుండెను. నగరమందలి వివిధజాతుల, వివిధవృత్తులవారి యభ్యుదయము కృషిసలుపు తత్సంబంధపుసంఘము లుత్సాహపూరితములై యుండినటుల జాతకములందలి వర్ణనలు విశదపరచుచున్నవి. ఈసంఘములసంఖ్య, పంచలకను నగరముల ప్రాముఖ్యతపై యాధారపడి యుండుచుండెను

వర్తక న్యాయము

సీమాగీతదాటక, శాంతిసంరక్షణమే ముఖ్య కర్తవ్యమని ముగించుకొనక ప్రభుత్వోద్యోగులందరు జనసామాన్యములో నాకటిగానుండు ప్రజాహితకార్యములు మత్యాహముతో పాల్గొనుచుండునటుల యనేక ప్రాచీన ప్రమాణములు కనబడుచున్నవి. ప్రజలయందు గల భక్తి రాజుల చే యుండి నటుల నే పాలకతంత్రభాగము పుట్టకుండుటకు చేయుంబడు సీయుద్ధికొరకు ప్రయత్నించుచుండిరి. ప్రజలసౌకర్యార్థము వ్యాపారులకు నష్టముసాటింపనటుల, కొనుచుకొనువారి యారోగ్యవస్తువులకు, వాని యుక్త స్థాయము, వర్తక లాభము గమనించి, వెలలు నిర్ణీతమగు చుండెను వస్తువుల విక్రయించుటలో నాడు మహానేరముగా విశ్చితమైయుండెను. స్వదేశవస్తువులపై వర్తకలాభము ప్రతిశతి ౫౦ విదేశవస్తువులపై ప్రతి ౧౫ నుంచబడుచుండెను. విదేశవస్తువులపై సుంకపుశాఖవారు ప్రతిశతి ౫ సుంకపుపన్ను నిర్ణయించుచు [illegible] కలాభము ౧౫ వరకు నుంచబడుచుండినటుల తెల్లముగుచున్నది ప్రజలను వైతులను వర్తకశకరిముకుల, ధనికుల మాయోపాయములనుండి కాపాడుటయే వెల రోగోద్ధమునకప్పుడు అనేక సౌకర్యములుగల యీనాగరకతయుగమునందిట్టి పూర్ణము లేవియు లెడియనేప్రముంచని సామ్రాజ్యధురీణు లేర్పరచకున్నను కొన్ని దేశీయరాజ్యములందింకను యిట్టి యనాగరకపద్ధతి యమలు విడుమేలనో విశదమగుటలేదు

ప్రభుత్వమువారి యాజ్ఞ దయ కివ్యాపారము చేయుట కౌనాడు వీలుకలుగుండెడిది వస్తు పరీక్షకుని పరీక్షానంతరమే యావస్తువ్యాపారము జరుపబడుచుండెను

తోలతులు

తరతుల కుతంత్రమునుండి జనసామాన్యము సురక్షించుట కానాడవలంబింప బడుచుండిన తక్కువిలువ నిర్ణయపద్ధతి నిశ్చయము, కులాధ్యక్షులు, సాంతవాద్యక్షులు సంస్థానాధ్యక్షులు మొదలగువారుగల ప్రత్యేకసంఘము లెక్కశాఖవలన జరుగుచుండెను. సుంకనిర్ణయము సుంకముపసూలుచేయుట. సరకుల అవసరము పూర్తిగావించుట, తూకనిర్ణయము, సరకులకు విలువ నిర్ణయించుట, వర్తకలాభనిర్ణయము, వర్తకానవ్యవ్యాపారము — దొంగతూకవ్యాపారము — అరికట్టుటయేశాఖోద్దేశమైయుండినందున తదనుగుణ్యము గానీశాఖ కర్తవ్యము నిర్వహించుచుండెను.

ప్రజలనుండి తమయిష్టానుసారము కూలిపాటవము రాబట్టుకొనకుండుటకై ప్రభుత్వమువారు శిల్పకారుల కార్యము — చేతిపనివారలు — వని దినవంతర పరిఫలము — కూలిపాటము — వారివారి కళాకౌశలముల ననుసరించి నిర్ణయించుటకొక ప్రత్యేకశాఖ నేర్పరచియుంచుచుండెను.

కార్మిక న్యాయము

కృషీవలుల, యజమానులమధ్య కూలిపాటవమునుగురించి నేర్పడుచుండు సహజమైనవివాదములు, విభేదములానాడు నిపుణులవలన పరిష్కృతములగుచుండెను. దీనివలన నే డీనాగరకప్రపంచమునందెల్లెడల నాట్యమాడుచున్న కూలిపాటవవ్యాజ్యములు — [illegible] — లాభమునకు కృషీవలుల కూలిపాటవముతగ్గించుట, పనిసంఖ్య తగ్గించుట మొదలగునవి — జరుగుటకానాడేమాత్రము వీలు లేకుండియుండెను. పని — కృషీవలుల, కార్మికుల, దరిద్రుల — యభ్యుదయమునకై ప్రయత్నించుచుండిన యీ సంఘములవివరములు యవన యాత్రికుల — చంద్రగుప్తచక్రవర్తి పరిపాలనాకాలమునందు భారతభూమి భ్రమణమొనర్చిన యవనదేశీయుల — వృత్తాంతములందుగలవు. కాని కౌటిల్యునివర్ణనములందు, యాత్రికుల వివరములందు — సభ్యులసంఖ్య, విధ్యుక్తధర్మము యర్థశాస్త్రమునందు నిశ్చితరూపమునకున్నను సభ్యులసంఖ్య మాత్రము నిర్ణీతమైలేదు. యాత్రికవరములందు సభ్యులకర్తవ్యము వర్ణింపబడిలేకున్నను వీరి సంఖ్య ౫ (అనగా ప్రతిసంఘమునందు) ౫ గా నుండినటులగలదు — భేదము గనబడుచున్నది.

నగరపాలకులు

నగరమందలి ముఖ్యాధికారి “నాగరకుడ”ని వ్యవహరింపబడుచుండెను. ఈతడు నగరరక్షకశాఖాధికారి — పోలీసు సూపరింటెండెంటు — గా వ్యాయాధికారిగా — మెజిస్ట్రేటు [మున్సిఫ్] నగరపాలకుడు సంపూర్ణాధ్యక్షుడుగా — మ్యునిసిపల్ ఛేర్మన్ లేక మేయర్ — నేగాక నగరమందలి యారోగ్యశాఖ, జనసంఖ్యగణనాశాఖ కితనియాధీనములైయుండెను. ప్రజలయారోగ్యము, స్వాస్థ్యసంరక్షణమున కవసరమగునియమములు కఠినముగా యాచరింపబడుచుండెను నగర జనసంఖ్యగణనమునందు ప్రజల, గృహముల సంఖ్యలు వివరించుటయేగాక ప్రజలయాదాయము, వ్యయము, వృత్తి, విద్య, శీలాశీలము మొదలగు ముఖ్యవిషయములన్నియు తత్సంబంధపు గ్రంథములందుల్లేఖితము లగుచుండినటుల యవనయాత్రికుల భ్రమణవివరములందు గలవు. ఇంతేగాక నగరములందలి వివిధజాతుల, వివిధసాంప్రదాయముల, విదేశీయుల, మహాంతుల నవాగంతకుల వివరములుల్లేఖితములగునటుల పాలించబడుచుండెను, కృత్యములు, పిలపింపబడుచుండెను, రాజసభాసదులు, మదిర క్రేతలు, భోజనాలయాధికారులు, సర్వావస్థలందు నగరరక్షకశాఖవారి “దివ్యదృష్టి”కి గురియగుచుండిరి. నాటకశాలలు, క్రీడాగృహములు, మొదలగు సార్వజనికగృహములందు నగరరక్షకులు ప్రచ్ఛన్నవేషధారులై నుండుచుండిరి.

పారిశుద్ధ్య సంఘము

నగరమందలి రాజమార్గములు, రహదారులు — నగరాధికారి నిరీక్షణమునందుండుచుండెను ప్రజల రాకపోకలం దాటంకపరచు మురుగుడు, కుళ్లినవస్తువులువదిలిచేసి వీధులందువేయువారు ప్రజల యారోగ్య హానికరములగు వస్తువులను రాజమార్గములగుండ పడవేయువారు నాడు శిక్షార్హులుగా లెక్కింపబడుచుండిరి. నగరావర్ణ

(తరువాయి మూడవ)

రాష్ట్రీయ వార్తలు

మెదకు

[ఒక విలేఖరి]

గ్రంథాలయమునకు విరాళము

[illegible]

డాక్టరు గారికి బదిలీ

[illegible]

ఒక ఆవుకు రెండుదూడలు

ఇక్కడ ఒక ఆవుకు ఒకే సారి రెండుదూడలు పుట్టినవి, రెండును బ్రతికియున్నవి. [illegible]

ఫరఖునగరము

(ఒక విలేఖరి)

[illegible]

ఆవరణములో యిండ్లు

[illegible]

గ్రంథాలయము

[illegible]

సిరిసిల్ల

రైతుల కోరిక

[illegible]

బెక్కేశ్వరము

[ఒక విలేఖరి]

గ్రంథాలయము

[illegible]

శ్రీ చంద్రశేఖరావధానిగారు అధ్యక్షులు
[illegible] కార్యదర్శి
సహాయ కార్యదర్శి
„ గోవిందు [illegible] రెడ్డిగారు
కోశాధ్యక్షులు
„ [illegible]
„ [illegible] సభ్యులు
(త్రైవేరియన్)
„ [illegible] సభ్యులు
„ [illegible] „
„ [illegible] „
„ [illegible] „

గులుబర్గా

[ఒక విలేఖరి]

నీటి కరవు

[illegible]

వర్షము

[illegible]

పట్నూరులో ప్లేగు

[illegible]

క్లాకుటవరు

[illegible]

కాకినాడ

ఆంధ్రసాహిత్య పరిషత్తు

[illegible]

[illegible]

ఇట్లు: విన్నవించు
సిరిసిల్ల తాలూకా రైతులు

మూలసంస్కరణ మీమాంస

సాంఘిక పద్ధతి యొక్క తత్త్వవిచారమువలన మానవాభ్యుదయమున కున్నతపథ మవలంబింపజేయు క్రమమే మూల సంస్కార ధర్మము

దేశాభ్యుదయమున కాటంకములు కలిగించుచున్న సాంఘిక, రాజకీయ సమస్యల పరిష్కారమునకు యువకులు భావి స్వతంత్ర భారత [illegible] భావోద్రేకులు గాక వివేచనాపరులై స్వతంత్రాలోచనాధీమంతులగు టత్యవసరము

పాశ్చాత్య నాగరకత యవివేకాధారముల గర్హించు మూలసంస్కారత్వము శాస్త్రీయ జ్ఞానము

[illegible] నగరమునందు సోదర యం. యన్. రాయిగారి యధ్యక్షత క్రింద సమావేశమైన యువక మహాసభ అధ్యక్షోపన్యాస మందలి ముఖ్యాంశములు

[illegible]

యువకులకొక సమష్టిరంగము

[illegible]

భారత జాతీయత్వాదర్శము

[illegible]

గోలకొండ పత్రిక

ఈశ్వరనామ సంవత్సర ఆషాఢ బ౹ ౧౧

సోమవారము

సంపూర్ణ మద్యపాన నిషేధము

మద్యపానము సంపూర్ణముగ తొలగవలెనని మహాత్ముడు కాంగ్రెసు మంత్రుల కుపదేశించిన మహామంత్రమును మదరాసు మంత్రివర్గమువారు అప్పుడే కార్యసాధన ప్రారంభించుటకు నిశ్చయించుకొనుట ప్రశంసార్హము, ప్రధానామాత్యులగు రాజగోపాలాచారిగారి జన్మభూమియగు సేలంజిల్లా సాధనక్షేత్రముగా నిర్ణీతమైనది. ముందా జిల్లాలో పూర్తిగా కల్లుదుకాణముల వేలము పాటవేయరాదను శ్రీముఖములు జిల్లాఅధికారులకు పంపబడినవి. ఇక్కడి అనుభవానంతరము క్రమక్రమముగ యితరజిల్లాలలో సహితమీమద్యపానసంపూర్ణనిషేధమంత్రముపదేశింపచేయుటకు నిశ్చయింపబడినది.

గాంధిమహాత్ముడుచేసిన అనేక సూచనలలో యిది వివాదనీయాంశము గా పరిణమించినది. బ్రిటీషుఇండియా లోని వివిధ రాష్ట్రముల ఆబ్కారి ఆదాయము రూ ౧౮ కోట్లు, విద్యాశాఖ ఖర్చు రూ ౧౨ కోట్లు. విద్యాశాఖ ఆదాయశాఖకాదు, ఇట్టి పరిస్థితులలో ఒక్కపెట్టున మద్యపాన నిషేధమును అమలుపరచుచో, ప్రభుత్వమునకు ఆబ్కారిఆదాయమంతరించుటచే, విద్యాశాఖకర్తవ్యములకు ప్రబలమగు అటంకములు కలుగునని ఆక్షేపకులు వాదించుచున్నారు. తుదకు జాతీయాభిమానముగల గొప్పవార్తాశాస్త్ర (Economics) పండితులగు ప్రొఫెసరు కె. టి. షాగారుసహితము ఈఆక్షేపణలోని బలము నొప్పుకొనకతప్పినది కాదు. సంపూర్ణనిషేధమును ఒక్కపెట్టున అంతట వ్యాపింపచేయుట కష్టముకాని, ఒకకాలవ్యవధి నిర్ణయించుకొని అంతకాలములో (అయిదేండ్లని షాగారి సూచన) మద్యపాన నిషేధమును సంపూర్ణముగ రాష్ట్రమంతటను అమలుకు వచ్చునట్లుచేయుట కష్టముకాదని షాగారు సూచించినారు. గాంధిమహాత్ముడు తన అభిప్రాయమును మరల విశదముచేయుచు ఒక్కసారిగ అంతటను మద్యపానము లేకుండచేయవలెనని తనఅభిప్రాయముకాదనియు, కాని రెండేండ్లలో అది సాధ్యమగుననియు, తనకు అనుభవము లేనందున ఇంకొకయేటివరకలివి, మూడేండ్లకాలనిర్ణయ మిచ్చుచున్నానని “హరిజన్” ద్వారా విశదపరచిరి. మూడేండ్లుకాక షాగారి అయిదేండ్లు అనుకొందము, లేక అంతకంటె మరిరెండేండ్లు హెచ్చింతము- ఎట్లైనను మద్యపానమును రాజ్యములో లేకుండచేయుట, అందును విశ్లేషించి “త్రాగుడు అగౌరవకరమనిభావించబడు భారతదేశమున సంపూర్ణముగ నిషేధించుట కష్టముకాదను అభిప్రాయముమాత్రము ధ్రువపడినది. సాధ్యమైనంతత్వరలో ఈదురాచారమును నిర్మూలింపచేయుట ముఖ్యమని నిశ్చితమైనది.

క్రమక్రమముగ మద్యపాననిషేధమును అమలుపరచుమార్గమును సూచించుచు షాగారు ఒకవంక పన్నును అంతకంతకు ఎక్కువచేయుచు, ఇంకొకవైపు మద్యము లమ్ముకాలమును తగ్గించుచు, మద్యమునమ్ము దుకాణములను, స్థలములను తగ్గించుచు; మద్యము నమ్ముకొనుటకు అనుమతి యిచ్చుటకు కఠినములైన షరతులను ఏర్పరచుచు నిర్ణీతకాలములో పల సంపూర్ణనిషేధోద్దేశ్యమును సాధింపవచ్చునని రున్నారు క్రమముగావచ్చిన ఈమార్పునకు ప్రజలుకూడ అలవాటుపడుటవలన తుదకు దొంగతనముగ మద్యము తయారుచేయుటయు, త్రాగుటయు ఉండదని షాగారు నమ్ముచున్నారు. దీనితోకూడ మద్యపానమునకు ప్రతికూలముగ ప్రచారము చేయుటకు ప్రభుత్వేతరసంస్థలు పూనుకొనవచ్చునని గాంధిమహాత్ముని సూచన.

ఇక ఆభువ మద్యపాన సంపూర్ణనిషేధమున తొలగిన ఆదాయమును సమకూర్చుకొనుటకుకూడ మార్గములు లేకపోలేదు. జీతములతగ్గింపు, ఇతర విధములఖర్చులలో వీలయినతగ్గింపులు, ధనికులనుండి ఎక్కువపన్నులు వసూలు చేయుట - ఈమార్గములు షాగారిచేతను గాంధిమహాత్మునిచేతనుసూచింపబడినవి. మొత్తముమీద గాంధిమహాత్ముడు కాంగ్రెసుమంత్రులకు పెట్టినసమస్య చాలగొప్పదని అంగీకరించక తప్పదు. భారతదేశముమాత్రమేగాక ప్రపంచమంతయు ఈసమస్యను పరిష్కరించుటకై కాంగ్రెసుమంత్రులు చేయుకృషిని చాలశ్రద్ధతో గమనించుచుండగలదు.

ఈసందర్భమున మనరాష్ట్రస్థితి నొకింతపరిశీలింతము. నిలవ నిధులనుండి లాగిన మొత్తములు ముక్కు గురిసాధారణములైన ఆదాయములను త్రోసివేసి మనరాష్ట్రముయొక్క సంవత్సరాదాయము ౭౫౦ లక్షలు అందు ౧౫౦ లక్షలు గంజాయి వల్లమందు మిన హాయించి తక్కిన ఆబ్కారిఆదాయము మొత్తము ఆదాయములోనిది నూటికి ౨౦ వంతులదాదాపుగనున్నది. విద్యపై ఖర్చు ౧౧౨౮౫౦. లెక్కప్రకారము దాదాపు నూటికి ౧౫ లెక్కలనున్నది ఇట్లు విద్యాశాఖఖర్చునను ఆబ్కారీ ఆదాయమునకును గలవాటిమనరాష్ట్రమందు బ్రిటిషిండియాలోకంటె ఎక్కువగనున్నది-అందువల్ల మనరాష్ట్రమందు మద్యపాన సంపూర్ణనిషేధమునకు వెంటనే ప్రారంభించుట అంతకష్టమనిపించదని ఎంచవచ్చును- మరియు ఒకసారి రైట్ ఆనరబిల్ సర్ అక్బర్ హైదరీగారే అంగీకరించినట్లు, మనరాష్ట్రము లోకొన్ని ప్రభుత్వశాఖలందు బ్రిటిషిండియాలోకంటె ఎక్కువజీతములున్నవి-వాటిలోతగ్గింపు చేయవచ్చును- ఇపుడు కాంగ్రెసురాష్ట్రములో మంత్రులజీతములను ప్రమాణముగ నుంచుకొని జీతములను తగ్గించుచో, ఇంకను ఎంతోఖర్చు తగ్గగలదు- మరియు ఆయవ్యయపత్రము సమర్పించునపుడు పలుమారులు ఆర్థికమంత్రిగానున్న సర్- అక్బర్ హైదరీగారు మనరాష్ట్రమందు ఆదాయపు పన్ను లేకపోయినను ఆర్థికస్థితిలోకూడ ఎక్కువపన్నులు లేకనే ఖర్చుపోను ఆదాయములో కొన్నిలక్షలు మిగిలించుకొనగలుగుట ఈ రాష్ట్రముయొక్క ప్రత్యేకమైన అదృష్టమనిచెప్పియున్నారు. ఆదాయపుపన్ను ఏల ఉండరాదు? మైసూరు రాష్ట్రములో మొత్తము ప్రభుత్వాదాయములో సుమారు ౬ వ వంతు ఆదాయపుపన్నుచే సమకూరుచున్నది- మనముకూడ దానిని అవలంబించవచ్చును- ఈవిధముగ ఖర్చులను తగ్గించుకొనుచు క్రమక్రమముగ పరిశ్రమల అభివృద్ధికి ఒకమంచిప్రణాళికను నిర్ణయించి జాగ్రత్తగ అమలుజరుపుచు, మద్యపాన సంపూర్ణనిషేధమును క్రమక్రమముగ అమలుజరుపుచో, జయముకలుగుటకు మన కున్నంత అవకాశము బ్రిటిషిండియాకు లేనట్లు కనిపించుచున్నది-

---

శ్రీ శ్రీ మసూదుజంగ్

నవాబు సర్ మసూదుజంగు బహాద్దరుగారు మొన్న హృదయస్తంభనము వలన మరణించిరని తెలుపుటకు దుఃఖించుచున్నాము.

వీరు పండితపుత్రులుగారు; విద్యావంతులు. సంస్కారప్రియులు. దేశసేవాపరాయణులు. అలీఘడు విశ్వవిద్యాలయ సంస్థాపనములో దేశమందలి యజ్ఞాపము పదాపంచల మొనరించుటకు వీరి పితామహుడగు నవాబ్ సయ్యదు అహమదుగారి కృషివలెనే వీరి రాష్ట్రమునందువిద్యాశాఖాధికారిగానున్నకాలములో శక్తివంచనలేక విద్యాభివృద్ధికెనలిపినకృషి, రాష్ట్రీయులకు విదితము. వీరు మన విద్యాశాఖయందు కలిగించిన సంస్కరణములు, విద్యావ్యాప్తికై కలిగించిన నదుపాయములు చిరస్మరణీయములు. ఉస్మానియా విశ్వవిద్యాలయ స్థాపనమునకు, అభివృద్ధికి చేయుంజవలెనే వలెనకృషి, కళాశాలాధ్యక్షులుగా వీరు నెరవేర్చిన సేవలు అనర్ఘప్రాయములు. ఈరాష్ట్రపు విద్యావేదికలందు వీరి పవిత్రనామము సువర్ణాక్షరములలో లిఖింపబడియుండుననుట నిర్వివాదాంశము. సోదరసంస్థానమగు భూపాలునకు వీరి యమూల్యసేవలు పూర్తిగా జడయుభాగ్యము కలుగకుండుటకువిచారపడుచు వీరి కుటుంబమునకు మాసానుభూతిని తెలియపరచు చున్నాము. పరమేశ్వరుడు వీరియాత్మకు శాంతిప్రసాదించుగాక!

లోకమాన్యుని పూజాపుష్పాలు

వర్తమాన భారత నిర్మాత

లోకమాన్యుడు ప్రజలలోనివాడు. మనలోని మహోన్నతుడు. ఒక మహాత్ముడు. వీరభావం వర్ధిల్లింది.

మన తరతరాలకరకు, ముందు పుట్టు బోయ్యేవారికిగూడా, వీరు వర్తమాన భారతనిర్మాతయై మనకందరికి. వీరు శతాబ్దాలకు బ్రతికి, మనకేమిచ్చినట్లు గౌరవిస్తారు. అట్టి మహావీరుని వచ్చినాడన్న నటనం మహాపాపం,అనంతకాలంవరకొ మహాశక్తి మనలో ప్రజ్వలిస్తూఉంటుంది. వారిశౌర్యం, ఆత్మసామర్థ్యత, వారి అమూల్యపత్రికను, వారి దేశప్రేమ మన జీవితాల్లో యిముడ్చుకొని అవి వారికు స్మారకం మనం భారతలోకమాన్యుని స్థాపిద్దాం.

—మహాత్ముడు.

* * * *

మింరాశిన వ్యాసా లింకో బలంగా, శక్తివంతంగా గుండెల మెట్టున్నాయి-

* * * *

లోకమాన్యుడు స్వభావంగా పండితుడు- అవసరాలవల్ల రాజకీయనేత- దేశపరాధీనత్వం వారిహృదయాన్ని కదిలించింది: స్వభావాన్ని అణిచివేసింది-

రాజకీయ యుద్ధంలో తన్మయుడయ్యాడు- ప్రాక్పశ్చాత్యుల నాగరికసమన్వయం చేసినా- ప్రభుత్వ చేతులకు మహానుభావుని దేశమునుండి బలవంతంగా తప్పించాలని అనుకున్నది-

జైలుకొట్లు స్వభావాన్ని కరణాన్ని- పుణ్యక్షేత్రమైంది- మాండలే మొక్కల గుహలాల్లో పదివంవత్సరాలనైన బలవంతంగా ప్రక్రాంతికల్పింది- తిలకు గొప్ప పారప్యతకు పరిశోధం- రాజకీయనేత గౌరవము నున్నగలితద్యారమూ దీనిఫలిత కిరణిపరచినుతే!

—సర్ రాధాకృష్ణుడు.

* * * *

బొంబాయినగరంలో పాశకపట్నమందు లోకమాన్యుడు చార్టిషా వద్ద్యకృత్యంకుదించి మాట్లాడా యూరాని భారతదేశాల నాగరకతా పోషణ్యకృత్యమాచించాడు. ఆపద్ధర్మాన్న వహించినవాడు పార్టీవారు- పట్టాంతరం "వీమండి తిలకుగారు, పిచాకచక్కోలు అభాద్యంగా కృతాచేసుకుంటూంటారు ఇంకిగొప్ప కళాగ్రబుద్ధియుండుటవల్ల మీరు చార్త్రికశోధనకే పరిపడ్డారు. మీరు దానికి పూనుకొంటె ప్రపంచవ్యాప్తి మీకతిప్పక వచ్చినుండి" అన్నారు దంటే "మా భారతజాతి గ్రామాలుగాదు- స్వరాజ్యం కల్పించాంటే నాజంటి పండితులు అక్కల బయకేయరాదు- ఇప్పట్లో మేమందరం కేకకడకి వదుండులిచించాలి- స్వరాజ్యసంపాదనకి మాకెలివిడేటల, శక్తిసామర్థ్యాలు పూర్తిగా భారతోద్యాళిని" అన్నాడు గంగాధరుడు-

* * * *

"రాష్ట్రమూలని" పాఠించినకోణాల్లో ఆఫీసికి వచ్చేలు, పల్లులూకొనాలని అందరన్నారు- తిలకన్నాడు, "కేసరి", "మరాఠా"పత్రికలు పెట్టినరోజుల్లో యిలాంటి దంభాలు సంపాదకీయాగౌరవాన్ని- పెట్టియుదకం- పత్రికల్లోమాట కొన్నెసారాలా-మాపక్కన్నీపరచి బల్లలుగా వాడేవాళ్ళం- సమన్య విషయాలగురించి

అప్పుడు రాత్రిపొంతగం మైంది- అంతా నిశ్శబ్దం; శాంతంగాఉంది- మరుసటిమూర్తం సద్దావుండి- పుడపయాన యెందొపోరం రాసున్న వో గ్రహించక ప్రజలు తిలకుశేఖరు పోయిగామైనరవి నిద్రించారు-

కాని ప్రపంచాన్ని పాలించే అనపాశక్తి మాత్రం ప్రజలకంట గౌరవింపబడి, ప్రేమింపబడిన దివ్యమూర్తిని మృత్యుపాశంమందు తనతోలాక్కుపోయింది-

తెల్లవారేసరికి భారతీయ పుష్పము కౌపరిరంగనుండి నిష్క్రమించాదని వారికి తెలిసింది-

* * * *

బజం వాదనిపోయింది- నిస్పృహభరించి- స్తుపులయ్యారు,కండ్లలో యేకేక్కొన్ని గుడ్డబాండ్లపాటిగంట్లంలో దింపుకొని యేం చేయటానికి- తోచక వారోన్ని కలయాడుటం మొదలెట్టారు-

అంత్యప్రయాణం అనిదరకొన్న యే బొంబాయినగరంలో వ్యాపించవలా- ప్రజలంతా ౭ గంటలకే సర్వాలుగృహా న్నిమట్టేశారు- ౯ గంటలకి మాశా మన్న వారి శకళ్మమైంది-

కార్మికులు మిల్లులుమానిలారు- వర్తకులు కొట్లుమానేశారు- మాన్యాదీలు భాశాలుకట్టేశారు- కోర్టులు రూపాయిలబదులు మూతులకట్టారు- అవమానంతా యింటిలలపుండుకేకే దేవుణ్ణి దర్శించాలని బయల్దేరారు-

* * * *

నిలకృ- చివర కాలంలో గొప్పగొప్ప యూరేగింపులు తెలీకాగా జరిగాయి-కాని బొంబాయినగరంలో ఇదిగట్టి ౧౯౨౦ నాటి వారిశవయాత్రమాత్రం బొంబాయి నగరానికి అనమానము-

విరీక్షిస్తున్న ప్రజలు దర్శించుకోవాలని విగ్రహాన్ని చౌపాటీకి తెచ్చిపెట్టారు-

శ్మశానంలో సమావాం మిఠిమీరిపోయింది- ఇసుకవేస్తే రాలకుండాఉంది- పేర పెంకొక పైలున్న కపాడుకు రెండులక్షలమంది వెంబడించారు.

అసహాయోద్యమం ప్రారంభించాలని యెందుకు మొత్తిన మహాత్ముడు పాలకీపక్కనవున్నాడు- షౌకతాలీ, కిద్వాయ్, శ్యాంసుందరు వంబడించారు-

మహారాష్ట్రపుత్ర దర్శించాలని పూనాకుండే దెంతు స్పెషల్ బల్లల్లో వచ్చుకొనసానికి ఆంతు ఫుట్టకపోతారు-

బుద్ధభగవానుని దహనకేసహం యెందుకు ట్లాలవాండ్లు వారు మాకంటే మామ కొనాలని ఆక్లతలు యెముచొందారట- ఇప్పుడే యుూనుకతూభావున యుంతలక్కాంతి ప్రదేశం మావనరంలోపుం వారిని రెండుపట్నాలు పట్టుపట్టాయి-

* * * *

పూనాన్కి పెట్టుటండరూ లోకమాన్యుని శరీరం పూనాలోనే దహించాలని అన్నారు- ఈగౌరవం మాబొంబాయినగరాన్కే పుండితే చాలని పట్టుబట్టిన బొంబాయివాండ్లకు అద్భుతంఅంది-

పూలపాలకిలో శరీరాన్ని పెట్టి మహాత్ముడు. షౌకతాలి, కిద్వా మొదలగువారుమోశారు.

ఆనేకులు పూలపూజచేయుటంవల్ల ఆనేకప్రదేశాల్లో పాలకి ఆపాలివివచ్చింది.

ప్రతిచోటుపూజలే! పార్సీ వర్తకులివ్వనరంధనం కట్టెలతిచిపై పెట్టగా, ప్రేమతో శరీరాన్ని పెట్టారు. సూర్యాస్తమయంలో మహారాష్ట్ర సుపుత్రుని భౌతికశేషాలు భస్మమయ్యాయి.

భారత స్వాతంత్ర్యరంగమునుంచి మహారథుడొకడిలా వెళ్లిపోయాడు, కాని ౧౭ యేండ్లక ర్వాత తిలకోరా పిలుపుపూతమవ్వుంది. గౌరవిస్తుంది.

ప్రతిసంవత్సర మిలాపూలందిన అవహరోద్యమ కాలాల్లో పుణ్యస్నానం పాల్గొనేమది. కాని యీసంవత్సరం యీపండుగ అపూర్వ దినమంతో కలుపుటంవల్ల మరింత ప్రాముఖ్యం వహించుడింది. దీంతో జాతియొక్క స్వాతంత్ర్యసంపాదన గమనానికి నూతనోత్సాహం పుంతిభరిస్తుంది.

* * *

లోకమాన్యుడు దివ్యలోకానికి వెళ్లే మా దేండ్లకుముందు విదంతక ప్రభుత్వానికి బంధిపిదరసంకోం నేటికి సరిపోతూవుంది.

"ఇలువ్యాప్తిగా ఆక్రమించుకొంటూంది మాకు సంపూర్ణాధికారమంది."

"అయింట్లో మాతోపాటు మీకింతఅధికారమిచ్చుటకుంటె మీయత్వరలో యిల్లువాలీచేయాల్సిందనే మాచించటం."

"ఇంతవరకు మీరియింట్లో కాలంగడిపారు. పెత్తనంచేశారు కొంతకాలం ఇంక మిమ్మల ఉండనిస్తుండుతాం, కాని యింటియజమానత్వం మేమని మిరిప్పటినుండి గ్రహించాలి, అప్పుడే మన సంధికుదురుతుంది."

ఈమాటల్లో యిప్పుడున్న కాంగ్రెసు మంత్రుల సాంబాదలున్నదిలేగదూ.

* * *

ఇది అసహాయోద్యమ మారంభంనో శలియుటచే మరింతప్యక్తమేర్పడింది.

అసహాయోద్యం,తిలకుగారి సంబంధంలో కొంతమ ప్రజాపక్ష వ్యాజ్యాపారులింకా భ్రమపడుతున్నారు.భారతీయ అశాంతిపితామహుడు, ఉద్యమ అశక్తిక్రమాన్ని, కర్మయోగి జాతిని ఆభివృద్ధిపరచి స్వాతంత్ర్యసంపాదనలకు తొట్టుకు కలిగెను అభివృద్ధి వలసాస్థలోకలిగించిన అసహాయోద్యంతో విముఖులైయుంటారా?

నమ్రతుంచు మెచ్చుకుంటచేయని యేసాధుము. అసహాయోద్య నామకరణం తిలకల్లే జరిగింది తవదు.

* * *

౧౯౧౬లోనే ఖిలాఫత్రోద్యమం ప్రారంభించారు."మనపైకు యింగ్లీషువాండ్ల చేతుల్లో వున్న పరిపాలనం మనపాయంతోనే జరుగుతూవుంది. ఈదేశ ప్రభుత్వాన్ని మీరైపాలించమండుటకు మీరు బోధించరేరా! మీయచేయముమన్న సాయాన్ని మీరాపేయరేరా" అని ప్రశ్నించాడోకసభలో.

* * *

పన్నుకాదనూలు వేసి శాంతిభంగంచేయడము మేము వీటికి సాయపడం. మనరక్తంతో,మనపైకంతో మనదేశాని కౌరవయుద్ధం చేసేవానికి మేం పాటుపడునడన్నాం. న్యాయపరిపాలనం చేకుంటూ- మేంచేయాలు గాం."

మాకోర్టులు మేము స్థాపిస్తాం. అవసరంవచ్చిన పన్ను లివ్వం. మీరందరొకటైన అలాచేయకేదు? అలాచేస్తే రేపటినుండి మీయన్వతం త్రుతే,"

ఇది అసహాయోద్యంగాక మరేంటి! లోకమాన్యుడు 30 యేండ్లకుముందు పెట్టినదేగాక మనపుద్యమాల్లోని మాతుమంత్రాలు.

* * *

లోకమాన్యుడు తురకలకు వ్యతిరేకమంటూ దబ్బుపడతారు. ఇదితుచ్ఛాబద్ధమని గొప్పగొప్పతురకలనేకులన్నారు.

హిందూతురకఅనైక్యత ముఖ్యమని నిశ్చయించినవాండ్లలో వీరొకరు. జాతీయ యేక త్వానికిది ముఖ్యమనియన్నాడు.

"మనము హిందువులం తురకలకు చాలా అనుకూలంశక్తిచిపోలేంగాకుని అంటున్నారు. కేశరంతటావేసు హిందువులకంవాణ్ణని అంటారు. యీనాపట్లంగకపోతే, తురకలనాని, రాజపుత్రులకుగాని, హిందువులలోని అంత్యజులనుగాని స్వపరిపాలనయిస్తే నేనం కగాలక్కించను. ఇప్పటిమాదిరి అవసరం ప్రభుత్వాకార్యమ యీయండం వెతికేదే!" అన్నాడు ౧౯౧౬- సలొ లక్నోలో

* * *

రాజ్యం మరివిషయాల్లో ప్రాముఖ్యం కలిగించుకోవటం వీరొప్పుకోకున్నా విరు మత విషయాల్లో మాత్రాచారులు కారు.

అంత్యజులంపరాణ చేశారు పిల్లవాడు గావున్నపుడేమంచే నేను గణపతిపుణ్యవాల్లో యిరువుల్లోకాటు కలిసేవాణ్ణి,వరస్పరభోజనాన్ని అంటుకోమన్ని మొదటినుండి తీసివేయాలనే వాణ్ణని వారికితెలియనిది కాదు" అని సమాంజరెగారక్కివారు.

* * *

"ఇస్లామున్నము కలుపనిదియనేదు" అన్నాడు ఖిలాఫతీకవాదం.

౧౯౦౯లో రాజద్రోహ నేరంక్రింద విచారింపడినప్పుడంటె క్షమాపణ కోరుకున్నారు కొందరు.

"ప్రపంచంలో వాటం దేశగౌరవం వా ప్రవర్తనక్కే. ఇష్టముతోంచినాకే మహారాష్ట్రంలో వుంటా అండమాన్ లోవుంటం సమానం. పూనానాయకుల్ని పరాభవించుటమే హితవ్రద్దే

౯౦. ఇతరుల్లామాదిన ఆశక్యాదనం నాలో లేదని ఓటి దాగా తెలుస్తుం"దన్నాడు.

* * *

"బలవంతరావు, స్వరాజ్యంవొస్తే నీకేం పుద్యోగం తీసుకుంటావ్. ప్రధానామాత్యుడవా? విదేశమంత్రివా? "ఆహ్నా దొక స్కూలు కుడు." అంటాడు, యీ ప్రపంచకీర్తిం మానుకొని స్వదేశీకాలేజీలో లెక్కల పండితుణ్ణౌతాను. రాజకీయాలంటే నాకసహ్యం. శ్యాలుపర్ పై గ్రంథరచనాయూలని యింగకొంతకుంది. దేశమంతా చెడిపోతూంటే మీరేంచేయుటంలా ఇందువల్లే నేను పూనుకోవల్సి వచ్చింద" న్నాడు.

* * *

సవరణ

౨౫-౭-౩౭ తేది సంచికయందలి "ప్రళయతాండవము" వ్యాసము శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారిదని పాఠకులు గమనింతురుగాక! పొరపాటువలన పేరు విడువబడినందులకు సున్నింపప్రార్థన.

గో. ప. సం.

మదరాసు

హరిజనోద్ధరణ కార్యములు అభివృద్ధిని గూర్చి మదరాసు కార్మికశాఖ మంత్రి ఆలోచనలు

మదరాసు రాష్ట్ర కార్మికశాఖ మంత్రియగు వి.వి. గిరిగారు వ్యవసాయశాఖమంత్రి, స్థానిక స్వపరిపాలనశాఖమంత్రి, కేంద్ర కార్యదర్శిని సైతస్పెల ఇతరపుమంత్రుల కార్యదర్శులను, మరిముగురిని ఆహ్వానించి జులై౨౫ వ తేది ఉదయము రామ,ఆరేక తమకార్యాలయమునందు హరిజనోద్ధరణకార్యముమగూర్చి ఆలోచనలు జరిపిరి. వివ్యుల్లుబాటుంచ్చోరగుటకు వారుచేయవలసయములో ప్రభుత్వమునకును హరిజనసేవకసంఘమునకును సంబంధమును ఏర్పరచుటకై మార్గములను ఆలోచించిరి. ఆలోచనలు పూర్తికానందువలన మరియొకసారిసమావేశము కావలసిఉంది.

ఒరిస్సా

శాసన సభ

ఒరిస్సాలో అతివృష్టివలన మహానది బ్రాహ్మణినదులలో ప్రయంకరమైన ప్రవాహములువచ్చెను. కొన్నిచోట్ల నదులకట్టలలో గండ్లుపడినవి. సాధారణముగా ౭౦ అడుగులమట్టమునకు నీరువచ్చినప్పుడే గొప్పప్రమాదమని గుర్తింపబడెను. అట్టిదిప్పుడు ౭౫౹౪ అడుగులమట్టమునకు వచ్చినది. కండ్లుపడినచోట్లను ప్రధానమంత్రి విశ్వనాథదాసుగారు పోయిచూచి ప్రమాదము సంభవించుచో కీడునివారణ ఏర్పాట్లు చేయుటకు మాట్యాక్ చేసిరి. పడిపోట్లలో గండ్లేర్పడినచోట్లను ఒమోషమునకున్న గ్రామములలో జాగ్రత్తగానుండుటకు ప్రజలకు దండోరావేయుమునకు హెచ్చరించబడిరి, ప్రమాద సమయమున పడవలతో తోడ్పడుటకు కొన్నిచోట్లు సేవకులు పిలిపించినట్లు ముందు ఆక్కడక్కడకొలీసులుంచబడిరి. ఇంజనీరులందరు జాగ్రత్తగ నున్నారు.

* * * *

వార్తలు

